అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం


బోధన్‌టౌన్: తాళిని చూపుతున్న పూజారి


నందిపేట మండలం విజయనగర్‌లో..


రుద్రూర్ మండల కేంద్రంలో..


బోధన్ శక్కర్‌నగర్‌లోని కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు

జిల్లాలో శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు ప్రత్యేక పూజలు జరిపించారు. పండుగ సందర్భంగా రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు గ్రామాల్లో శ్రీరాముడి భారీ విగ్రహాలతో హనుమాన్ మాలధారణ స్వాములు శోభాయాత్ర చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


మోస్రా ఆలయంలో..


నవీపేట: శోభాయాత్రలో హనుమాన్ స్వాములు


ఎడపల్లి మండలం పోచారం రామాలయంలో..


తాళ్లరాంపూర్‌లో శోభాయాత్ర చేస్తున్న మహిళలు


కోటగిరిలో..


నందిపేట కేదారీశ్వర ఆశ్రమంలో..


కమ్మర్‌పల్లి జంబి హన్మాన్ ఆలయంలో..


మాక్లూర్ రామాలయంలో..


రెంజల్లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు


సాలూరలో రాములోరి శోభాయాత్ర


తాడ్‌బిలోలిలో పల్లకిసేవలో గ్రామస్తులు..


ఆర్మూర్‌టౌన్: సిద్ధుల గుట్టపై కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి..


మోర్తాడ్: తలంబ్రాలు మోసుకొస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్


వేల్పూర్‌లోని రామాలయం వద్ద ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

క్లుప్తంగా

'మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా గళం విప్పాలి'



ఆర్మూర్‌టౌన్: దేశంలో ప్రజలను మత ఘర్షణలకు పురికొల్పుతున్న మతోన్మాదులకు వ్యతిరేకంగా గళం విప్పాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు పి.రామకృష్ణ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఆదివారం సీపీఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో మత రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మైనారిటీల హక్కులు కాలరాస్తున్నారని విమర్శించారు. నాయకులు దేవారం, ముత్తెన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వండి



మోర్తాడ్: ఏర్గట్లలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్యకు విన్నవించారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసినా అనుమతి లేదని ముసుగు వేయించారని వారు వెల్లడించారు. ఆదివారం సీపీని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు.

కొల్‌పూర్‌లో హోమం



నందిపేట్(ఆర్మూర్): కొల్‌పూర్‌లో గల శ్రీ భూమయోగేశ్వర ఆశ్రమంలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న వసంత నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఆశ్రమ వ్యవస్థాపకులు చింతరమేష్ స్వామి ఆధ్వర్యంలో పూర్ణాహుతి, కలశపూజ, రుద్రచండీ హవనాత్మక సప్తశతి హోమం నిర్వహించారు.

రణదీవెకు నివాళులు



వర్ని: సీఐటీయూ వ్యవస్థాపకులు బీటీ రణదీవె వర్ధంతిని వర్ని మండల కేంద్రంలో ఆదివారం గ్రామపంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతలు సాయిలు, చరణ్, వీరయ్య, చిన్న సాయిలు, నరసయ్య పాల్గొన్నారు.

'బోనస్' దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి



కోటగిరి: రైతులకు రావాల్సిన బోనస్ దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ చైర్మన్ యలమంచిలి శ్రీనివాస్ రావ్ డిమాండ్ చేశారు. కోటగిరిలో ఆదివారం ఆయన మాట్లాడారు. కొందరు రైస్ మిల్లర్లు, నియోజకవర్గ ప్రధాన ప్రజాప్రతినిధి అనుచరులు కుమ్మక్కై రైస్‌మిల్ ధాన్యం, బోనస్ కుంభకోణం చేశారని ఆరోపించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం కుంభకోణం జరిగిందని, ఇది పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో కార్యకర్తలతో కలెక్టరేట్‌కు తరలివెళ్లి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్, డీసీసీబీ డైరెక్టర్ కమలాకర్‌రెడ్డి, జిల్లా మైనారిటీ కార్యదర్శి వహీద్ హుస్సేన్, నేతలు సలీం, విఠల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీరు ప్రవహించేదెలా?


నల్లూర్ వద్ద డ్రైనేజీలో వేసిన చెత్త

బాల్కొండ : జాతీయ రహదారి–44లో నల్లూరు వద్ద పక్కన వర్షపు నీరు ప్రవహించటానికి నిర్మించిన డ్రైనేజీలు చెత్తతో దర్శనమిస్తున్నాయి. పనికి రాని చెత్తంతా కాలువలో వేశారు. దీంతో ఇటీవల కురిసిన వర్షానికి డ్రైనేజీలో వర్షపు నీరు ముందుకు కదలక రహదారి జలమయమైంది. అధికారులు స్పందించి డ్రైనేజీల్లోని చెత్తను, పూడికను తొలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి


కళ్యాపూర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రూరల్ సీఐ విజయ్‌బాబు

రెంజల్(బోధన్): యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు పేర్కొన్నారు. మండలంలోని కళ్యాపూర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 11 సంవత్సరాలుగా చలివేంద్రాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

నల్లూర్‌లో చలివేంద్రం ప్రారంభం..

బాల్కొండ: ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామంలో స్థానికుడు జంగం పోశెట్టి కుమార్తె మమత జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ ప్రారంభించారు. వీడీసీ అధ్యక్షుడు నారాయణ, సభ్యులు రమణ, గంగాధర్, నవీన్ పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో..

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్‌లో ఖతార్ వలస కార్మికుడు గంగాధర్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామస్తులు ఆదివారం ప్రారంభించారు. గ్రామస్తులు బైకాని మహేష్, నరేందర్, ముఖేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

రక్షణ లేని ఎంపీడీవో కార్యాలయం


పగిలిన కిటికీ అద్దాలు

డొంకేశ్వర్(ఆర్మూర్) : ఇటీవల మండల కేంద్రంలో ఏర్పాటైన నూతన ఎంపీడీవో కార్యాలయానికి భద్రత కరువైంది. సౌకర్యాలు, రక్షణ చర్యలు తీసుకోకుండానే అధికారులు హడావుడిగా ఆఫీసును సిద్ధం చేశారు. కొన్ని టేబుళ్లు, కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. కానీ, వాటి భద్రతను మరిచారు. భవనానికి నలువైపులా ఉన్న కిటికీలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అద్దాలు పలిగిపోయి కిటికీలు ఊడిపోయాయి. బయటి వ్యక్తులు రాళ్లు విసిరితే కంప్యూటర్లు దెబ్బతినే అవకాశముంది. వర్షపు జల్లులకు తడిసే అవకాశం కూడా ఉంది. అధికారులు స్పందించి కిటికీలకు మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

నవోదయ ఫలితాల్లో ఇందూరు విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్

బోధన్ : జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్ష ఫలితాల్లో బోధన్‌కు చెందిన ఇందూర్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు.ఈ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు వంశీక, ఆరుషి, రిష్విత, అస్మిత, సాత్విక మంచి మార్కులు సాధించి నవోదయ విద్యాలయంలో ప్రవేశ అర్హత సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం నిజామాబాద్ నగరంలో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్, విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన సదరు విద్యార్థులను శాలువా, జ్ఞాపిక అందించి ఎమ్మెల్యే అభినందించారు.

కంకర వేశారు.. సీసీ మరిచారు


నందిపేట రాజానగర్ కాలనీలో కంకర వేసి వదిలేసిన రోడ్డు

నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు నెల రోజుల కింద కంకర వేసి వదిలేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నందిపేట మండల కేంద్రంలోని పలు వీధుల లో సీసీ రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు. కా గా కొన్ని కాలనీలలో సీసీ రోడ్డు పనులు పూర్తవుతున్నప్పటికీ మరికొన్ని కాలనీలలో పనులు నిలిచిపోయాయి. రాజానగర్, రామ్‌నగర్ కాలనీలలోని పలు వీధులలో నెలరోజుల క్రితం కంకర వేసి వదిలేశారు. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి కాంట్రాక్టర్లతో తొందరగా సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు


ఆర్మూర్‌లో జెండావిష్కరణకు హాజరైన ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడారు. 1980లో స్థాపితమైన బీజేపీ 45 ఏళ్లుగా ప్రజల ఆశీర్వాదంతో ఎదుగుతోందన్నారు. ధర్మ పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. శ్రీరామనవమి, బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఒకే రోజు రావడం శుభపరిణామమని వ్యాఖ్యానించారు. దేశ సమగ్రతను కాపాడడం బీజేపీతోనే సాధ్యమన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆర్మూర్ పట్టణంలో బీజేపీ జెండా ఎగరాలని స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఆకాంక్షించారు. – సాక్షి నెట్‌వర్క్


మోర్తాడ్‌లో..


ఏర్గట్ల మండల కేంద్రంలో..


వేల్పూర్‌లో..


భీమ్‌గల్‌లో ..


నవీపేటలో ..


కమ్మర్‌పల్లిలో ..


కల్లెడిలో..


ఆలూర్‌లో..


రుద్రూర్‌లో..

నేడు కోటగిరిలో విద్యుత్ వినియోగదారుల వేదిక

రుద్రూర్ : కోటగిరి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం ఉదయం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ నగేష్ కుమార్, పోతంగల్, రుద్రూర్ ట్రాన్స్‌కో ఏఈలు ప్రకృద్దీన్, శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందన్నారు. ఆయా మండలాల్లో ఐదు సెక్షన్ల పరిధిలో విద్యుత్ సమస్యలున్న వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని కోరారు.

సినిమాలు

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 వృషభ-10.30, ఎల్‌వైఎఫ్-1.40, 28సీ-7.55, కోర్ట్-4.45, 10.25
స్క్రీన్-2 సికిందర్ (హిందీ) - 10.00, 1.00, 7.10, 10.10, రాబిన్‌హుడ్-4.00
స్క్రీన్-3 మ్యాడ్ స్క్వేర్-11.20, 2.05, 4.50, 7.35, 10.20
స్క్రీన్-4 కోర్ట్-10.10, రాబిన్‌హుడ్-1.15, 10.20 వీర-4.25, ఆదిత్య369-7.15



మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,800	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	83,805		

– నిజామాబాద్ బిజినెస్

రోడ్డును ఆక్రమిస్తున్న ముళ్లపొదలు


నాగాపూర్ రోడ్డులో ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లు

బాల్కొండ : మండలంలోని కిసాన్‌నగర్ దుబ్బా ప్రాంతం నుంచి నాగాపూర్, ఇత్వార్‌పేట్ గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంలో ఇరు వైపులా ముళ్ల పొదలు ఏపుగా పెరిగాయి. ప్రధానంగా కిసాన్‌నగర్, నాగాపూర్ చౌరస్తా మధ్యలో పెరిగిన ముళ్ల చెట్లు రోడ్డుపై వరకు వచ్చాయి.రోడ్డుపై ప్రయాణించేటప్పుడు కళ్లకు తాకుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలిగించేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.